తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి

# శ్రీ వేంకటేశ్వర శ్రవణం సంస్థ

సబ్‌సెంటర్ : శంకర్ ఫౌండేషన్, విశాఖపట్నం

## ఉచిత వినికిడి లోపాల నిర్ధారణ మరియు శిక్షణ

## "మానవ సేవే మాధవ సేవ"

తిరుమల తిరుపతి దేవస్థానం వారు వినికిడి లోపము గల చిన్న పిల్లలను గుర్తించి, వారి వినికిడి లోపాన్ని నిర్ధారించి, వారి వినికిడి లోపాన్ని అధిగమించి తదుపరి సాధారణ జీవితం గడుపునట్లు చేయుటకు గాను " శ్రీ వేంకటేశ్వర శ్రవణం సంస్థ సబ్ సెంటర్ ను శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి, నాయుడుతోట, విశాఖపట్నం నందు ఏర్పాటు చేయబడినది.

వినికిడి లోపంతో బాధపడుతున్న చిన్నపిల్లల వినికిడి లోపాన్ని ఆధునిక పద్ధతుల ద్వారా గుర్తించి ప్రత్యేక శిక్షణ ద్వారా భాషాభివృద్ధి చేయుటకు గాను ఈ సంస్థ ఏర్పాటు చేయబడినది.

**వినికిడిలోపం గల (0-3 సం॥) పిల్లల తల్లిదండ్రులకు విజ్ఞప్తి**

1) పిల్లలకు వినపడటంలేదు అన్న సందేహం కల్గినపుడు

2) ఒక సంవత్సరం వయస్సు పైబడిననూ పిల్లలు మాట్లాడలేక పోతున్నప్పుడు వెంటనే 'శ్రవణం సంస్థ' శంకర్ ఫౌండేషన్‌కు తీసుకొనిరండి.

## తిరుమల తిరుపతి దేవస్థానముల వారి సౌజన్యంతో అందించబడు ఉచిత సౌకర్యములు

1) ఆధునిక పరికరాలచే వినికిడి పరీక్షలు చేసి వినికిడి సామర్థ్యాన్ని నిర్ధారించుట.

2) రెండు చెవులకు తగిన వినికిడి యంత్రాలను అమర్చుట.

3) భాషాభివృద్ధి కొరకు అనుభవజ్ఞులైన మరియు ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే ప్రత్యేక శిక్షణ ఇప్పించుట.

4) బిడ్డకు మరియు తల్లి/సంరక్షకురాలికి హాస్టల్, భోజన మరియు వైద్య సౌకర్యములు కల్పించుట.

మాటలు రాని 0-3 సంవత్సరముల వయస్సు గల మీ చిన్నారులకు మాటలతోబాటుగా విద్యాబుద్ధులు నేర్పించుకునేందుకు వారి భావి భవిష్యత్తు సాధారణ పిల్లలవలే కొనసాగేందుకు తిరుమల తిరుపతి దేవస్థానము వారిచే స్థాపించబడిన 'శ్రవణం సంస్థ' శంకర్ ఫౌండేషన్ ను వెంటనే సంప్రదించండి.

తదుపరి వివరాలకు

**శ్రీ వేంకటేశ్వర శ్రవణం సంస్థ,**
సబ్ సెంటర్ : **శంకర్ ఫౌండేషన్,**
సాయిమాధవనగర్, నాయుడుతోట, విశాఖపట్నం-47.
ఫోన్ : 0891-6581756
సంప్రదించుటకు : ఎస్. కనకలింగేశ్వరరావు 9949588529

సాయిమాధవనగర్,
నాయుడుతోట

శ్రవణం సబ్ సెంటర్ ప్రధానాధికారి
శంకర్ ఫౌండేషన్, విశాఖపట్నం-47.